చెర్లభూత్కూర్‌లో విద్యుత్ స్తంభం సరిచేస్తున్న విద్యుత్ సిబ్బంది, గ్రామ రైతులు

విద్యుత్ స్తంభాలకు మరమ్మతు

'నమస్తే' కథనానికి స్పందన

కరీంనగర్ రూరల్, మే 25: కరీంనగర్ మండలం చెర్లభూత్కూర్ గ్రామంలోని ప్రధాన విద్యుత్ లైన్ 11 కేవీ స్తంభాలు పంటపొలాల్లో వంగి ప్రమాదకరంగా మారడంతో రైతులు పడుతున్న ఇబ్బందులపై శనివారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. ఈ మేరకు లైన్‌మెన్ రాజు, హెల్పర్ రవీందర్, కోటేశ్ గ్రామానికి చేరుకొని, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంతంలోని పంట పొలాల్లో వంగిన విద్యుత్ స్తంభాలను సరి చేశారు. వారికి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కూర శ్యాంసుందర్ రెడ్డి ట్రాక్టర్‌ను సమకూర్చగా, గ్రామ రైతుల సహకారంతో అధికారులు సమస్య పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు

- స్కూల్ యూనిఫామ్స్‌తో పాటు జ్యూట్ బ్యాగులు తయారు చేయాలి
- కలెక్టర్ పమేలా సత్పతి
- మెప్మా ఆధ్వర్యంలోని యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్ల పరిశీలన

స్కూల్ డ్రెస్సులను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కార్పొరేషన్, మే 25: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటునందిస్తున్నదని, ఇందులో భాగంగా మహిళా సంఘాలకు స్కూల్స్ యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను అప్పగించిందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. నగరంలోని భాగ్యనగర్, సరస్వతీనగర్‌లో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కూల్స్ యూనిఫామ్ స్టిచ్చింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు సంవత్సర కాలం ధరించేలా డబుల్ స్టిచ్చింగ్‌తో యూనిఫామ్స్ మన్నికగా ఉండాలన్నారు. అలాగే స్కూల్ పిల్లలకు అవసరమయ్యే జ్యూట్ బ్యాగులను తయారు చేయాలని సూచించారు. వాటిని పిల్లలు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. జూన్ 5లోగా యూనిఫామ్స్ సిద్ధం కావాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులతో అత్యుత్తమైన విద్యనందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే పాఠశాలల్లో మరమ్మతు పనులు చేపట్టామన్నారు. విద్యార్థులు కొత్త వాతావరణంలో అడుగుపెట్టేలా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మెప్మా పీడీ స్వరూపారాణి, డీఎంసీ శ్రీవాణి, టీఎంసీ అనిత, సీఈవోలు, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

- రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధించాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

కార్పొరేషన్, మే 25: కరీంనగర్‌ను పరిశుభ్ర నగరంగా మార్చేందుకు పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. శనివారం స్థానిక నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో పారిశుధ్య పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎవరూ క్షేత్రస్థాయిలో పని చేయనందున వారందరికీ వెంటనే మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రధాన రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణపై దృష్టి పెట్టాలని, పొడి చెత్తను డీఆర్‌సీ కేంద్రానికి, తడి చెత్తను కంపోస్టు కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పారిశుధ్య వాహనాలకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ దుకాణాల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు జరుపాలని, నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ విక్రయిస్తే జరిమానా విధించాలన్నారు. అలాగే రోడ్లపై చెత్త వేసే వారిని గుర్తించి జరిమానా విధించాలని ఆదేశించారు. మురుగు కాల్వల్లో చెత్తను తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్, శానిటరీ సూపర్‌వైజర్ రాజమనోహర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

తెలంగాణ చౌక్, మే 25: ప్రైవేట్ కార్పొరేట్ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఫీజు నియంత్రణ చట్టం అమలుపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రమేశ్, పీడీఎస్‌యూ కార్యదర్శి రత్నం, ఎంఎస్ఎఫ్ నాయకుడు నవీన్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేశ్‌పటేల్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యుగేందర్ హాజరై మాట్లాడుతూ, ఫీజులు బహిర్గతం చేయకుండా యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఫీజు నియంత్రణ చట్టం అమలు ద్వారా విద్యార్థులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

సైదాపూర్ రైతు వేదికలో మాట్లాడుతున్న హుజూరాబాద్ ఏడీఏ సునీత

విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలి

- రైతులకు వ్యవసాయాధికారుల అవగాహన

వీణవంక/ చొప్పదండి/ శంకరపట్నం/ సైదాపూర్/ కరీంనగర్ రూరల్/ తిమ్మాపూర్ రూరల్, మే 25: రైతులు విత్తనాలు కొనేముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. శనివారం చొప్పదండి, సైదాపూర్, వీణవంక, శంకరపట్నం, తిమ్మాపూర్, కరీంనగర్ మండలాల్లోని వివిధ గ్రామాల రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు.. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతులు విత్తనాలు కొనేముందు సంబంధిత బిల్ రసీదు తప్పకుండా తీసుకోవాలని, అధీకృత విత్తన లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల సమాచారం వ్యవసాయశాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో వీణవంక ఏవో గణేశ్, ఏఈవోలు రాకేశ్, అచ్యుత్, సంగీత, స్రవంతి, నాయకులు జైపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సలీం, కరీంనగర్ మండల వ్యవసాయాధికారి బీ సత్యం, కరీంనగర్ రూరల్ ఎస్ఐ శేఖర్, ఏఈవో పెద్దితల్లి, శంకరపట్నం మండల ఏఈవోలు సునంద, లక్ష్మీప్రసూన, తిమ్మాపూర్ ఏఈవోలు స్వామి, ప్రవీణ్ పాల్గొన్నారు. సైదాపూర్ రైతు వేదికలో హుజూరాబాద్ ఏడీఏ సునీత విత్తనాల డీలర్లతో సమావేశమయ్యారు. అనుమతి ఉన్న విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని సూచించారు. ఇక్కడ మండల వ్యవసాయాధికారి వైదేహి, ఏఎస్ఐ మల్లారెడ్డి, ఏఈవో తిరునగరి నిఖిల్‌కుమార్, రైతులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసు

- జిల్లా వ్యాప్తంగా తనిఖీల్లో పోలీస్, వ్యవసాయాధికారులు

మానకొండూర్: సీడ్ కంపెనీలో విత్తనాలను తనిఖీ చేస్తున్న సీఐ రాజ్‌కుమార్, పక్కన వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి

మానకొండూర్/ హుజూరాబాద్ రూరల్/ శంకరపట్నం/ ఇల్లందకుంట/ చొప్పదండి/ సైదాపూర్/ గన్నేరువరం/ కరీంనగర్ రూరల్/ తిమ్మాపూర్ రూరల్, మే 25: నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్, వ్యవసాయ అధికారులు హెచ్చరించారు. శనివారం కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి, హుజూరాబాద్, శంకరపట్నం, సైదాపూర్, గన్నేరువరం, తిమ్మాపూర్ మండలాల్లోని సీడ్ కంపెనీలు, ఫర్టిలైజర్ దుకాణాలు, డీసీఎంఎస్, సీఎస్సీ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందజేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే క్రిమినల్ కేసు నమోదుతో పాటు పీడీ యాక్టు అమలు చేస్తామని హెచ్చరించారు. ఆయా చోట్ల తనిఖీల్లో హుజూరాబాద్ ఏడీఏ సునీత, మండల వ్యవసాయాధికారి వైదేహి, ఏఎస్ఐ మల్లారెడ్డి, ఏఈవో తిరునగరి నిఖిల్‌కుమార్, మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, హుజూరాబాద్ ఏవో సునీల్‌కుమార్, ఏఈవో సతీశ్, కేశవపట్నం మండల వ్యవసాయాధికారి ఆర్ శ్రీనివాస్, ఎస్ఐ పీ లక్ష్మారెడ్డి, తిమ్మాపూర్ సీఐ స్వామి, గన్నేరువరం ఏవో కిరణ్మయి, ఎస్ఐ నరేశ్, ఇల్లందకుంట ఏఈవోలు రాకేశ్, తిరుపతి, మమత, సంపత్, వీణవంక ఎస్ఐ తిరుపతి, ఏవో గణేశ్, కరీంనగర్ రూరల్ ఎస్ఐ శేఖర్, వ్యవసాయ అధికారి బీ సత్యం, తిమ్మాపూర్ ఏవో సురేందర్, ఎస్ఐ చేరాలు, చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంగుల

కార్పొరేషన్, మే 25: కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో గల మహాలక్ష్మీ గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నాలుగో బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శనివారం తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్లు గందె మాధవీ మహేశ్, ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు, గోపాల్‌రావు, భూపతి, మురళీ, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

రేకుర్తి కంటి దవాఖానలో మాడ్యులర్ థియేటర్ ప్రారంభం

మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభిస్తున్న లయన్ సూర్యరాజ్

విద్యానగర్, మే 25 : రేకుర్తి కంటి దవాఖానలో మాడ్యులర్ ఓటీ కాంప్లెక్స్‌ను శనివారం లయన్ సూర్యరాజ్ ప్రారంభించారు. రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలందించాలని ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్‌ను మాడ్యులర్ థియేటర్‌గా మార్చినట్లు చెప్పారు. ఈ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లలో బయటి వాతావరణం నుంచి ఎలాంటి ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. ఇలాంటి అత్యాధునిక మాడ్యులర్ థియేటర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం దవాఖానకు గర్వకారణమన్నారు. ఆధునిక కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కొండ వేణు మూర్తి సూచించారు. కార్యక్రమంలో దవాఖాన ట్రస్టీలు వైస్ చైర్మన్ చిదుర సురేశ్, కార్యదర్శి ప్రకాశ్ హోల్లా, టీ మురళీధర్‌రావు, కోల అన్నారెడ్డి, లంబు సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, ఎంసీ ఎన్ వెంకటేశ్వర్‌రావు, కోదండరాం, మోర భద్రేశం, డాక్టర్లు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Nelli Krishna, S/o: Nelli Sammaiah, Age: 34 years, Occ: Business, R/o: 6-88/31/1, Jagirpally H/o: Saidapoor, V-Saidapoor mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Bornapally-Huzurabad Revenue village shivar in survey number 273/C, a vacant house plot to an extent of 205.21 square yards, its equivalent to 171.55 square meters within the boundaries is situated Bornapally-Huzurabad village post and mandal Hanmakonda dist bounded on:

North: Kubera Restaurant
South: Plot of Gundarapu Veerachary
East: R&B Road leads to Karimnagar to Warangal
West: Plot of M. Chandrakala
Is situated at Bornapally-Huzurabad town and mandal of Karimnagar dist

Date: 24-05-2024
Sd/- G. LAXMANA MURTHY, Advocate
Huzurabad. Cell No. 94403 69866

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు గైనిక్, అనుభవం గల నర్సులు (GNM/B.Sc Nursing) కావలెను. స్వయంగా సంప్రదించండి: పుల్లెల హాస్పిటల్, KNR.
NTK-317429

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

అదుపు తప్పిన కారు: ఒకరి మృతి

తిమ్మాపూర్, మే 25: కారు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన ఘటనలో కారులో కూర్చుని ఉన్న వ్యక్తి మృతి చెందాడు. ఎల్ఎండీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన ఉదేర్ల రాయనర్సు(55) కరీంనగర్ మండలం నగునూరు గ్రామంలో వ్యవసాయ కూలి పని చేసుకుంటూ కొన్ని ఏళ్ల నుంచి కుటుంబంతో కలిసి ఉంటున్నారు. నగునూరుకు చెందిన గాండ్ల హరీశ్ కుమార్ అనే వ్యక్తి తిమ్మాపూర్‌లోని తన అత్తగారి ఇంటి వద్ద పని ఉందని చెప్పడంతో ఇద్దరూ కలిసి తిమ్మాపూర్ బయలుదేరారు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయంలో అలుగునూర్ శివారులోని కాకతీయ కాల్వ సమీపంలో కారు అతివేగంగా వెళ్తూ ముందు లారీని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ప్రహరీని ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ముందు కూర్చున్న రాయనర్సు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎల్ఎండీ ఎస్ఐ చేరాలు, బ్లూకోల్ట్స్ సిబ్బంది నరేశ్, లక్ష్మీనారాయణ ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రాయనర్సు కొడుకు ఉదేర్ల సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పీపీవీలో ప్రతి మొక్కనూ కాపాడాలి

శంకరపట్నం, మే 25: పల్లె ప్రకృతి వనాల్లో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని జిల్లా పంచాయతీ అధికారి ఏ రవీందర్ ఆదేశించారు. శనివారం ఆయన మండలంలోని కొత్తగట్టు గ్రామాన్ని సందర్శించారు. వైకుంఠధామం, వన నర్సరీ, పల్లె ప్రకృతివనం, క్రీడా ప్రాంగణం, కంపోస్ట్ షెడ్డును తనిఖీ చేశారు. తడి, పొడి చెత్త సేకరణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా ఇలా వేరు చేసిన తర్వాత మాత్రమే కంపోస్ట్ షెడ్డుకు తరలించాలని చెప్పారు. అన్ని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీవో బషీరొద్దీన్‌కు తెలిపారు. ఆయా చోట్ల పంచాయతీ, ఈజీఎస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఈజీఎస్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ

తెలంగాణచౌక్, మే 25: ప్రయాణికురాలు మరిచిపోయిన బ్యాగును ఆర్టీసీ సిబ్బంది తిరిగి అప్పగించి నిజాయితీ చాటారు. శనివారం కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కొత్తపల్లికి చెందిన ప్రయాణికురాలు ఆశాషైని హడావుడిలో బ్యాగును బస్టాండ్‌లో మరిచిపోయారు. భద్రతా సిబ్బంది కవిత, సెక్యూరిటీ గార్డు నారాయణ బ్యాగును గమనించి, ఏఎస్ఐ లక్ష్మీకి అప్పగించగా, బ్యాగులో ఉన్న ఆధారాలతో ప్రయాణికురాలికి సమాచారం అందించారు. అధికారుల సమక్షంలో బ్యాగును అప్పగించారు. కాగా, నిజాయితీగా బ్యాగు అప్పగించిన ఆర్టీసీ సిబ్బందికి ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలుపగా, వారిని ఉన్నతాధికారులు అభినందించారు.

రైతులకు అవగాహన సదస్సులు

కరీంనగర్ రూరల్, మే 25: విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఏవో సత్యం తెలిపారు. 27న బొమ్మకల్, చామనపల్లి, చెర్లభూత్కూర్, నగునూర్, 28న మొగ్దుంపూర్, దుర్శేడ్, ఎలబోతారం, 29న ఇరుకుల్ల, జూబ్లీనగర్, చేగుర్తి, ఫకీర్‌పేట, 30న తాహెర్‌కొండాపూర్‌లో, 31న బహ్దూర్‌ఖాన్‌పేట, దబ్బపల్లి, మందులపల్లి జీపీ కార్యాలయాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సదస్సులు కొనసాగుతాయని పేర్కొన్నారు. రైతులు హాజరుకావాలని కోరారు.

మృత్యుంజయ మహాదేవాలయంలో మండపం ప్రారంభం

తిమ్మాపూర్ రూరల్, మే 25: ఎల్ఎండీలోని మృత్యుంజయ మహాదేవాలయంలో శనివారం దేవాలయ మండపాన్ని ఆలయ చైర్మన్ చల్ల మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో భారతీ తీర్థ పురస్కార గ్రహీత, దేవాలయ ముఖ్య సలహాదారు పురాణం మహేశ్వర్ శర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో శివకుమార్, రమేశ్, మధుసూదన్ రావు, కిషన్, శ్రీనివాస్ రెడ్డి, బాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించొద్దు

- కలెక్టర్ పమేలా సత్పతి

రుక్మాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోల రమేశ్‌ను అభినందిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా, మే 25 : విద్యార్థులు లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించొద్దని, అహర్నిశలు శ్రమించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఎంత కష్టం వచ్చినా వెనుకడుగు మాత్రం వేయవద్దని, ముందుకే సాగాలని సూచించారు. కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్‌లోని వీ కన్వెన్షన్ హాల్‌లో శనివారం వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంప వజ్రమ్మ మూడో విద్యా పురస్కార్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.మూడు వేల నగదు, గోల్డ్ మెడల్‌ను అందజేశారు. అలాగే రుక్మాపూర్ మోడల్ స్కూల్ పదో తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రిన్సిపాల్ కోల రమేశ్‌ను అభినందించారు. సమావేశంలో సివిల్స్ ర్యాంకర్లు నందాల సాయికిరణ్, కొలనుపాక సహన, వెంకట్ ఫౌండేషన్ చైర్మన్ గంప వెంకట్, వైస్ ప్రెసిడెంట్ జయ రాములు, సెక్రటరీ సతీశ్ కుమార్, నాగరాజు, వెంకట్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాలీబాల్ జట్టు సభ్యుడికి సత్కారం

హనుమాండ్లను సత్కరిస్తున్న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, బాల్యమిత్రులు

కొత్తపల్లి, మే 25 : ఈ నెల 22 నుంచి 24 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర జట్టు విజయం సాధించడంలో విశేష కృషిచేసిన ఎస్ ఆర్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుడిని ప్రతినిధులు శనివారం ఘనంగా సత్కరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన హనుమాండ్లు జట్టు సభ్యుడిగా ఉండి తెలంగాణ రాష్ట్ర జట్టు జాతీయస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించడంలో ముఖ్య భూమిక పోషించాడు. ఈ క్రమంలో ఆయనను ఎస్ ఆర్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, బాల్య స్నేహితులు, మిత్రులు సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి, ఎస్ఆర్ఆర్ వర్కర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్, కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు గిన్నె లక్ష్మణ్, మల్లేశం, వెంకట్‌రెడ్డి, రఘు, గంగారెడ్డి, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభిమాని కుటుంబానికి చేయూత

కమాన్‌చౌరస్తా, మే 25 : ప్రభాస్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు సీపల్లి రమేశ్ ఈ నెల 22న మృతిచెందగా, అతడి కుటుంబాన్ని ప్రభాస్ పీఏ రామకృష్ణ పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభాస్ సినిమా పనుల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో బాధిత కుటుంబానికి చేయూతగా తన ద్వారా ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. సినిమా పనుల తర్వాత రమేశ్ కుటుంబానికి స్వయంగా సహకారం అందిస్తానని ప్రభాస్ చెప్పారని రామకృష్ణ పేర్కొన్నారు.

సీపల్లి రమేశ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రామకృష్ణ

చెత్త నిర్వహణను సక్రమంగా చేపట్టాలి

గంగాధర, మే 25 : మండలంలోని కురిక్యాల, మల్లాపూర్ గ్రామాల్లో ఉపాధిహామీ పనులను పంచాయతీ రాజ్‌శాఖ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం సందర్భంగా ఎండదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలించి తడి పొడి చెత్త నిర్వహణను సక్రమంగా చేపట్టాలన్నారు. బొమ్మలమ్మగుట్ట వద్ద ఉన్న నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ ఏసీడీ కృష్ణ, ఎంపీడీవో రాము, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, ఏపీవో లోకేశ్వరి, ఈసీ సత్యప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి జ్ఞాతికారెడ్డి, పంచాయతీ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

గ్రామాలను సందర్శించిన జాయింట్ కమిషనర్

రామడుగు (చొప్పదండి), మే 25: మండలంలోని వెలిచాల, షానగర్ గ్రామాలను రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ శ్రీనివాసరావు సందర్శించారు. గ్రామాల్లో ఉన్న అసెట్స్, కంపోస్టు షెడ్డు, నర్సరీ, క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. ఆయన వెంట డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో రాజేశ్వరి, ఏపీడీ కృష్ణ, ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి, ఏపీవో రాధ, పంచాయతీ కార్యదర్శులు అరుణ్, మధు, టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.

ఓబీసీల ఆశాజ్యోతి పూలే

చిగురుమామిడి, మే 25: ఓబీసీల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే అని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడిచర్ల రాజు కొనియాడారు. శనివారం ఆయన మండలంలోని సుందరగిరి గ్రామంలో మాట్లాడుతూ, రిజర్వేషన్లకు సంబంధించి ఓబీసీలు కలకత్తా హైకోర్టులో పోరాడి కేసు గెలవడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు గర్దాస్ సతీశ్, బీజేపీ మండలాధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కంది శంకర్, నాయకులు ముంజ చంద్రయ్య, బుర్ర శ్రీనివాస్, జంగ శ్రీనివాస్ రెడ్డి, నడిగట్టు కిరణ్, వెంకన్న, శేఖర్, సంపత్, రమేశ్, చంద్రయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మే 24: విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర పనులు చేపడుతున్నందున ఆదివారం నగరంలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-1, 2 ఏడీఈ నరేందర్, సుధీర్ కుమార్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఉదయం 8.30నుంచి 11గంటల వరకు మహిళా డిగ్రీ కాలేజీ, కశ్మీర్ గడ్డ, ముకరంపుర, ఉదయం 9నుంచి 11గంటల వరకు శ్రీనివాస థియేటర్ ఏరియా, షాషామహల్, పద్మశాలీ వీధి, మధు గార్డెన్ ఏరియా, ఆటో నగర్, కేబుల్ బ్రిడ్జి ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

మట్టి అక్రమ తరలింపుపై రాష్ట్ర కమిషనర్‌కు ఫిర్యాదు

జమ్మికుంట, మే25: మండలంలోని మాచనపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనిలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి అక్రమంగా మట్టిని ఇటుక బట్టీల యజమానులకు అమ్ముకుని, సొమ్ముచేసుకున్న దందాపై సమగ్ర విచారణ చేయాలని ఆ గ్రామానికి చెందిన బండారి కుమార్, దొంతరవేన రమేశ్, పొలసాని సంపత్‌రావు, గాండ్ల శీను, రవీందర్‌రెడ్డి హైదరాబాద్‌లోని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన నాయకులు రాజేశ్వర్‌రావు, తిరుపతిరెడ్డి, లత, కార్యదర్శి శివరంజని, ఫీల్డ్ అసిస్టెంటు అనురాధ, తదితరులు నిబంధనలకు విరుద్ధంగా గ్రామానికి చెందాల్సిన ఊర చెరువు మట్టిని అక్రమంగా జమ్మికుంటలోని ఇటుక బట్టీ వ్యాపారులకు అమ్ముకున్నారని అందులో పేర్కొన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో భీమేశ్‌కు ఫిర్యాదు చేశామని, విచారణ అనంతరం కేవలం షోకాజ్ నోటీసులతో సరిపెట్టారన్నారు. మట్టి తరలింపులో ప్రమేయమున్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూసేలా ఆదేశాలు జారీ చేయాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సుజాత

మానకొండూర్, మే 25: విధుల్లో నిర్లక్ష్యం చేసే వైద్యసిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి సుజాత హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం చేసే సిబ్బందిని తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. దవాఖాన ఆవరణ అపరిశుభ్రంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వ్యవహరించిన ఐదుగురు సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీచేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రాజూనాయక్, సిబ్బంది ఉన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

కరీంనగర్ రూరల్, మే 25: ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి, మరమ్మతు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, జూన్ 5 నాటికి వాటిని పూర్తి చేయాలని కరీంనగర్ మండల స్పెషల్ ఆఫీసర్, జడ్పీ సీఈవో ఎం శ్రీనివాస్ సూచించారు. శనివారం జూబ్లీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో చేపట్టిన పనులపై హెచ్ఎం, ఏఏపీసీ చైర్మన్‌తో సమీక్షించారు. పనులకు ఎప్పటికప్పుడు పరిశీలించి ఎంబీ రికార్డు చేయాలని ఏఈకి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవ్‌రావు, ఎంఈవో మధుసూదనాచారి, ఏపీఎం, ఏఈ, మహిళా గ్రూపుల సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణచౌక్, మే 25: ప్రభుత్వ నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. నగరంలోని డీవైఎఫ్ఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలు, కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి రాజు, నాయకులు శ్రావణ్, ప్రసాద్, అరవింద్, రాజేందర్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఎనిమిది మందికి జైలు

రాంనగర్, మే 25: కరీంనగర్ పట్టణంలో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన 36 మందిని ట్రాఫిక్ పోలీసులు శనివారం మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, ఒకరికి 10 రోజులు, ఇద్దరికి ఏడు రోజులు, ఐదుగురికి మూడు రోజుల జైలుశిక్ష, రూ.19 వేల జరిమానా విధించారు. మిగతా 28మందికి రూ.43,500 జరిమానా విధించారు. పట్టణంలో ప్రతిరోజూ స్పెషల్ డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుశిక్ష తప్పదని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ తెలిపారు.

పేద మహిళలకు చీరల వితరణ

విద్యానగర్, మే 25: మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యుడు మోహన్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా మురళీ మనోహరాచారి సహకారంతో శనివారం నగరంలో సుమారు 150 మందికి అన్నదానం, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే మానసిక వికలాంగులకు నిత్యావసర సరుకులు అందజేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్నాశ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో రూప, హనురోప్ పాల్గొన్నారు.